ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-07-2025,శనివారం

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD



## మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణం


.భారత్‌మాల్దీవుల చారిత్రక ఒప్పందం: రూ. 4,850 కోట్ల రుణం రక్షణ సహకారం 2025

.కీలక ఒప్పందాలు ఆర్థిక సహాయం ఉచిత వాణిజ్య ఒప్పందం

.మౌలిక సదుపాయాల అభివృద్ధి సామాజిక ప్రాజెక్టులు,60 ఏళ్ల ద్వైపాక్షిక సంబంధాలు

**జూలై26,భారత్‌మాల్దీవుల** చారిత్రక ఒప్పందం:రూ.4,850 కోట్ల రుణం రక్షణ సహకారం 2025 మధ్య సంబంధాలు చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలి మాల్దీవుల పర్యటనలో రెండు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి.ఈ పర్యటనలో రూ.4,850 కోట్ల రుణసాయం,72 సైనిక వాహనాల బహుమతి,మరియు ఉచిత వాణిజ్య ఒప్పందం చర్చలు ప్రారంభించడం వంటి ముఖ్యమైన అంశాలు చోటు చేసుకున్నాయి.ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య ఆర్థిక,రక్షణ,మరియు మౌలిక వసతుల సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయి.మోదీ పర్యటన:ఘన స్వాగతం ద్వైపాక్షిక చర్చలు ఘన స్వాగతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 25,2025న మాల్దీవుల రాజధాని మాలేలోని వెలనా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగగానే అధ్యక్షుడు మహమ్మద్ ముయిజు మరియు ఆయన మంత్రివర్గ సభ్యులు ఘనంగా స్వాగతించారు.రిపబ్లిక్ స్క్వేర్‌లో 21 తుపాకులతో గౌరవ వందనం,సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో మోదీకి అద్భుత స్వాగతం లభించింది.ముయిజు విమానాశ్రయంలో స్వయంగా స్వాగతించడం నన్ను గాఢంగా కదిలించింది.భారత్‌మాల్దీవుల స్నేహం కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని నేను ఆశిస్తున్నాను,అని మోదీ సామాజిక మీడియాలో పేర్కొన్నారు.ద్వైపాక్షిక చర్చలు మోదీ మరియు ముయిజు మధ్య ఒకరితో ఒకరు చర్చలు జరిపిన తర్వాత,రెండు దేశాల ప్రతినిధుల స్థాయిలో విస్తృత చర్చలు >>2

# రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు



**జూలై26,బంగాళాఖాతంలో** వాయుగుండం ప్రభావం వల్ల గత వారం రోజుల నుండి ఆంధ్ర, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.తెలంగాణలో అన్ని జిల్లాలకు వర్షాలు వాయువ్య బంగాళాఖాతం దాని పరిసరాల్లోని పశ్చిమబెంగాల్ తీరం,బాంగ్లాదేశ్ ప్రాంతంలో వాయుగుండం ఏర్పడింది.ఈశాన్య అరేబియన్ సముద్ర ప్రాంతం నుంచి మహారాష్ట్ర మీదుగా ఉత్తర చత్తీస్గడ్ ప్రాంతంలోని ఉపరితల ఆవర్తనం వరకు సగటు సముద్రమట్టం నుంచి 5.8 కి మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. వచ్చే రెండు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.శని,ఆదివారాల్లో రాష్ట్రంలోని కొన్నిజిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది.నేడు తెలంగాణలోని ఆదిలాబాద్,కొమరంభీం,మంచిర్యాల,నిర్మల్,నిజామాబాద్ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తాయి.అలాగే నేడు,రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలలోఅక్కడక్కడ ఉరుములు,మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.అలాగే తెలంగాణలో ఈరోజు మేఘాలు,ముసురు వాతావరణం ఉంటుంది. ఆంధ్రలో కూడా భారీ వర్షాలు. >>2




## గృహ ప్రవేశానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లు సిద్ధం

**జూలై26,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన 5 వేల ఇళ్లు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయి.సంబంధిత అధికారులు తాజాగా ఈ విషయాన్ని వెల్లడించారు.ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసిన ఈ ఇళ్లను త్వరలో లబ్ధిదారులకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు తెలిపారు. పేదవారి గృహ కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగవంతంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఇప్పటి వరకు 1.73 లక్షల ఇండ్లనిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. వాటిలో దాదాపు 8వేలఇళ్లు స్లాబ్‌దశ వరకు పూర్తయ్యాయి,మరో 57వేల ఇళ్లు నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.ప్రభుత్వం నిర్మాణానికి అవసరమైన నిధుల్ని అందిస్తుండటంతోపనులు నిరవధికం కొనసాగుతున్నాయి. అవసరమైన రకాల మౌలిక సదుపాయాల కల్పనతోపాటే,నాణ్యతా ప్రమాణాలుపాటిస్తూపనులుజరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.నిధుల విడుదల,లబ్ధిదారుల పరిశీలన ఇప్పటికే లబ్ధిదారుల ఖాతాల్లో రూ.386.12 కోట్లు జమచేసినట్లు అధికారులు >>2

## నర్సులే సమాజానికి ప్రాణదాతలు- గవర్నర్



**జూలై26,హైదరాబాద్(శేరిలింగంపల్లి):**నర్సింగ్ వృత్తి కీలకమైనదని,నర్సులే సమాజానికి ప్రాణ ప్రధాతలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు,బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుంచి బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రుల 4వ బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమం చందానగర్ గంగాంలోని మహిళ దక్షతసమితి ప్రాంగంణంలో జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.నర్సులు సమాజానికి అదృశ్యశక్తులన్నారు.నర్సులు కేవలం డిగ్రీలు తీసుకోవడమే కాకుండా సరికొత్త బాధ్యతలు,హామీలు,మానవ జాతికి సేవ చేయలన్న లక్ష్యాన్ని స్వీకరించారని గుర్తుచేసుకోవాలన్నారు.డాక్టర్ సరోజ్ బజాజ్‌లాంటి నాయకత్వపు మార్గనిర్దేకత్వంలో విద్యార్థులు నూతన ప్రపంచంలోనికి ఎంతో ఉత్సాహంతో డిగ్రీ సాధించారని,సాధికారతతో కూడిన మహిళలుగా సమాజానికి చికిత్స చేయటానికి బయటఅడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. మహమ్మారుల సమయంలో రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్, ఐపీఎస్ అధికారిణి అభిలాష బిస్త్ మాట్లాడుతూ.నర్సింగ్ అనేది కేవలం ఒక ఉద్యోగం కాదని,అదొక దైవకార్యంలాంటి దన్నారు.వృత్తిపరమైన జీవితాల్లోనికి పవిత్రభావనతో అడుగుపెట్టాలన్నారు.వసుధ స్నాతకోత్స వసభకు హజరైన గవర్నర్ జిష్ణుదేవవర్మ ఫార్మా కెమ్ లిమిటెడ్ సీఎండీ మంతెన వెంకట రామరాజు మాట్లాడుతూ వైద్యవ్యవస్థకు ఎంతగానో అవసరమైన నర్సింగ్ వృత్తి కీలకమైన దన్నారు. తపాడియా డయాగ్నస్టిక్స్ ఎండి డాక్టర్ మహేశ్ తపాడియా మాట్లాడుతూ.కోవిడ్ వంటి మహమ్మారుల సమయంలో కూడా ఎంతో ధైర్యంగా సేవలందించిన మహిళా దక్షత సమితికి తమవంతు సహకారం అందిస్తామని, ఉచితంగా నర్సింగ్ విద్యార్థులందరికి తలసీమియా పరీక్షలు చేయిస్తామన్నారు.మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్‌సరోజ్ బజాజ్ మాట్లాడుతూ 1991లో స్థాపించిన తమ సంస్థలో ఇప్పటి వరకు 10వేల మందికి పైగా యువతులు నిరుపేదలుగా తమ వద్దకు వచ్చినవారేనని, వారికి వైద్యం, ఆర్థిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణనిచ్చి జీవితంలో స్థిరపడే విధంగా తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు.

## గోవిందుని ఆలయంలో 'మహాద్వారం' రగడ

**జూలై26, వేంకటేశ్వరస్వామిని** ఎంతో భక్తితో విశ్వాసంతో సామాన్య భక్తులు నుండి ప్రముఖుల వరకు దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు ప్రశాంత మనస్సుతో రావడం పరిపాటి.మనస్సంతా గోవింద నామంతోనే పరితపిస్తుంటుంది. అలాంటిది కొందరు ప్రజాప్రతి నిధులు మొక్కుబడిగా దేవదేవుడిని దర్శనం చేసుకున్నామా,తమ పలుకుబడి ఉపయోగించి ఆర్భాటంగా ఆలయ ఉద్యోగులపై పెత్తనం చలాయించామా?అనే రీతిలో వ్యవహరిస్తుండటం భక్తిభావాన్ని దెబ్బ తీసేలా మారింది.ఇలాంటి ఘటనలు వరుసగా తరచూ చోటుచేసు కొంటుండటంతో క్యూలైన్లో ఉన్న భక్తులేగాక ఎంతో భక్తిభావంతో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తుండటం ఇప్పుడు రచ్చచర్చగా మారింది.విఐపిల ప్రత్యేక దర్శన మార్గం మహాద్వారం నుంచి ప్రారంభమై, ఆలయం లోపల ప్రత్యేక రీతిలో సాగుతుంది సాధారణంగా ప్రముఖులు తమతో బాటు వచ్చే విఐపిలను వెంకన్న దర్శనానికి వెంటబెట్టుకుని వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ నుండి ఆలయంలోనికి వస్తుంటారు.ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనంలో ప్రజాప్రతినిదులు,వారి సిఫార్సు లేఖలపై వచ్చేభక్తులు,రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులు వస్తుంటారు.వీరంతా ఆలయంలో మహద్వారం నుండి ధ్వజస్తంభం దాటుకుని బంగారు వాకిలి మీదుగా ఆనంద నిలయంలోనికి చేరుకుంటారు. మొదటిగడప కులశేఖరపడి వరకు వెళ్ళి మరీ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దగ్గరగా నిలబడిదర్శనం చేసుకుని ఆశీసులందుకుంటారు.వీరంతా తిరిగి ఆలయంలోపల నుండి



వెలుపలకు రావడానికి మార్గం ఉంది.ఈ మార్గంలోనే వెలుపలకు రావాలి.ఆలయ భద్రతా వ్యవస్థపై ప్రజాప్రతి నిధుల తీరుతో సందేహాలు అయితే కొందరు ప్రజాప్రతినిధులు తమ పలుగు చూపాలనే తపనతో వెలుపల గడప నుండి మహద్వారం గేట్ మీదుగా బయటకు రావడానికి సుముఖత చూపుతుంటారు.అయితే తిరుమల ఆలయంలో మహద్వారం గేట్ అత్యంత భద్రతతో కూడుకున్నది.ఈగేట్నుండి వెలుపలకు ఆలయం లోపల విధులు నిర్వహించే అర్చకులు, టిటిడి పాలకమండలి చైర్మన్, ఇఒ, అదనపు ఇఒ, జెఇఒ, సివిఎస్, ఆలయ ఏవిఎస్,ప్రధాన అర్చకలు, అర్చ కులకు మాత్రమే వెసలుబాటు ఉంది. ఇంకా ఆలయంలోపల భక్తుల రద్దీ ఎక్కువైన సమయంలో భక్తులు సులభంగా వెలుపలకు రావడానికి మహద్వారం గేట్లను తెరచి పంపుతుంటారు.ఆ సమయంలో కూడా భక్తులు ఎవరూ ఈగేట్లో లోపలకు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత అక్కడి సిబ్బందిపై ఉంటుంది.అలాంటిది ఇటీవల కాలంలో తరచూ కొందరు ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు తమ ప్రాపకం కోసం మహద్వారం గేట్నుండి వెలుపలకు రావడానికి అక్కడి సిబ్బందితో దిగుతున్నారు. మర్యాద పూర్వక సూచనలకూ లొంగనినేతలు. టిటిడి ఉద్యోగులపై ఆగ్రహావేశాలు నిబంధనలకు విరుద్దంగా గేట్ తెరవలేమని, వెలుపల కెళ్ళే మార్గం నుండి వెళ్ళాలని మర్యాదపూర్వకంగా సూచించినా అందుకు తిరస్కరించి >>2

## టిజిసిఎస్బి ఆధ్వర్యంలో సైబర్ వారియర్లు, అధికారులకు ప్రత్యేక శిక్షణ


**జూలై26,హైదరాబాద్:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సైబర్ వారియర్లు,సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేసే అధికారులకు శుక్రవారం నాడు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది.బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్లో ని టిజిసి ఎస్బి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని డైరక్టర్ శిఖా గోయల్ ప్రారంభించారు.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని తెలిపారు.సైబర్ నేరాలను నివారించేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందని ఆమె అన్నారు. ఈ క్రమంలోనే సైబర్ నేరాలపై విచారణ చేసే అధికారులకు వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో సైబర్ నేరాలపై విచారణతో పాటు ఫోరెన్సిలో తాజాగావున్న సాధనాలు,సాంకేతితల గురించి వివరించడం, నేరగాళ్లను పట్టుకునేందుకు అనుసరించాల్సి వ్యూహాలను ఎలా అమలు చేయాలనే దానిపై చెప్పడం జరిగిందని ఆమె వెల్లడించారు.గత ఏడాదితో పోలిస్తే 2025లో సైబర్ నేరాలు 16 శాతం తగ్గాయి ఈ శిక్షణలో 25 మంది సైబర్ వారియర్లతో పాటు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ల నుంచి 15 మంది అధికారులను ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు.సైబర్ నేరాలపై విచారించే అధికారులు నిరంతరం అప్రమత్తంగా




వుం డడంతో పాటు విచారణ సమయంలో వేగవంతంగా వ్యవహరించాలని శిఖా గోయల్ కోరారు.నిర్లిప్తత ఎంతమాత్రం పనికిరాదని ఆమె హెచ్చరించారు.రాష్ట్రంలో 2024తో పోలిస్తే 2025లో సైబర్ నేరాలు 16 శాతం తగ్గాయని గణాంకాలు చెబుతున్నాయని ఆమెఅన్నారు.అయితే దేశవ్యాప్తంగా ఈనేరాలు 37శాతం పెరిగాయని ఆమె తెలిపారు.ఈ ఏడాది రాష్ట్రంలో సైబర్ నేరాల వల్ల బాధితులు 726 కోట్ల రూపాయలు నష్టపోతు ఇందులో 105 కోట్ల రూపాయలను జప్తు చేసి బాధితులకు అందజేసి నట్లు శిఖా గోయల్ తెలిపారు. దీంతో పాటు 1657 సిం కార్డులు,7178 ఐఎంఈఐ.565 యుఆర్‌ఎల్ను బ్లాక్ చేశామని రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలపై చైతన్య కార్యక్రమాలుచే బట్టామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిసిఎస్బి ఎస్పి హర్షవర్ధన్ సహా ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## వలసలపై మరోసారి నోరుపారేసుకున్న ట్రంప్


**జూలై26,అమెరికా అధ్యక్షుడు** డొనాల్డ్ ట్రంప్ అవకాశం వచ్చిన ప్రతిసారీ వలసపై తనదైన శైలిలో విమర్శిస్తుంటారు.తాజాగా ట్రంప్ వలసలపై యూరపు ను హెచ్చరించారు.ట్రంప్ యూరప్ పర్యటనలో భాగంగా శనివారం స్కాట్లాండ్ చేరుకున్న ఆయన విమానం దిగిన తరువాత మీడియాతో మాట్లాడారు.వలసల ప్రవాహంయూరప్ నాశనం చేస్తోందని హెచ్చరించారు.వ్యవస్థను సరిచేసుకోకపోతే ఇక యూరప్ మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు.వలసల విషయంలో మీరు వెంటనే జాగ్రత్తలు తీసుకోకపోతే యూరప్ మీ చేతుల్లో ఉండదు. మీ వ్యవస్థను కట్టుదిట్టంగా నడిపించండి.లేదంటే మీరుయూరప్‌ను కోల్పోతారు అనిట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.వలసల ప్రవాహాన్ని ఆపాలి:ట్రంప్‌యూరప్,ముఖ్యంగా చాలాదేశాల్లో జరుగుతున్న ఈభయంకర మైన దండయాత్రను(వలసలప్రవాహాన్ని)మీరు వెంటనే ఆపాలి అని ట్రంప్,సూచించారు. యుఎన్ఒ(ఐక్యరాజ్యసమితి) 2020 అంచనాల ప్రకారం,దాదాపు 87మిలియన్ల వలసదారులు యూరప్ లో నివసిస్తున్నారు అని తెలిపింది.వలసలపై ట్రంప్ కఠిన చర్యలు ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి



కఠినమైన వలసవ్యతి రేక విధానాన్ని అనుసరిస్తున్నారు.అమెరికా చరిత్రలో అతిపెద్ద వలసదారుల బహిష్కరణ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తానని ఆయన ప్రతిజ్ఞచేసిన సంగతి తెలిసిందే.అన్నట్లుగా ట్రంప్ ఆచరించి చూపిస్తున్నారు.ఇప్పటివరకు వేలాదిమందిని బహిష్కరించారు.ట్రంప్‌విధానాలపట్ల అమెరికాలో విస్తృత నిరసనలకు దిగారు అక్కడి ప్రజలు.హార్వర్డ్ యూనివర్సిటీకి ట్రంప్ ఫండ్స్‌ను తగ్గించడమే కాక ఇక విదేశీయులు ఇందులో చదవకుండా నిషేధాన్ని విధించారు. >>2

## పంటలకు ప్రాణం.వర్షాలతో అన్నదాతల హర్షం

**జూలై26,ఖమ్మం:** ఉమ్మడి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల పంటలకు ఊపిరి పోసినట్లయింది ఈ ఏడాది ప్రారంభంలో నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించిన ఎప్పటికీ సరైన వర్షాలు కురవలేదు దీంతో మొదట్లో పంటలు సాగు చేసే రైతులు వర్షాలు లేక రెండు మూడు దఫాలుగా దుక్కిలో విత్తనాలను నాటవలసి వచ్చింది. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నారు ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది వానల కోసం రైతులు నెల రోజులుగా ఎదురు చూస్తున్నారు. జూన్ నెలలో వర్షాలకు వేసిన విత్తనాలు మొలవక పోవటం అన్నదాతలను ఆందోళన కలిగించింది.వ్యవసాయ శాఖ కాలం వచ్చాక పెరిగిన ఎండ వడగాల్పుల వల్ల వేసిన విత్తనాల మొలకలు కూడా ఎండి పోయాయి ఖమ్మం జిల్లాలో వానాకాలంలో 5.80 లక్షల ఎకరాల్లో ఎకరాల్లోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6.30లక్ష ఎకరాల్లో పంటలు పండించాలని వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది.ఆ మేరకు ఉమ్మడి జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు కుంటలు బావులలో బోర్లలో నీరు చేరటంతో వరి నాట్లు వేసే పనుల్లో రైతులు నిమగ్నమై ఉన్నారు వీటితోపాటు వర్షాభా పరిస్థితి వల్ల ఇంకా సాగు చేయాల్సిన మొక్కజొన్న జొన్న కంది మిరప తోటలను పూర్తిస్థాయిలో వేయలేకపోయారు.అధిక రేట్లకు ఈ వర్షాల వల్ల ఆ పంటలను కూడా ఇప్పుడు వేసే అవకాశం ఉంది ఈ దశలో రైతులకు అవసరమైన యూరియా కాంప్లెక్స్ డిఏపి లాంటి ఎరువులు మార్కెట్లో దొరకటం లేదు ఎరుల కోసం రైతులు దుకాణాల చుట్టూ పడిగాపులు కాస్తున్నారు ప్రధానంగా ఖమ్మం కొత్తగూడెం భద్రాచలం పాల్వంచ మధిర సత్తుపల్లి ఇల్లందు తదితర ప్రాంతాల్లో రైతులు ఎరువుల దుకాణాల ముందు ముందు క్యూలు కట్టి నిల్చుంటున్నారు ఒకవైపున ప్రభుత్వం ఎరువులకు ఎలాంటి కొరతలేదని ఎరువులు బ్లాక్ మార్కెట్లో తరలించిన గాని అధిక రేట్లకు వికరించిన గాని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నప్పటికీ వ్యాపారుల్లో మార్పు రావటం లేదు.



ఫలితంగా ఒకవైపు ఎరువుల సరఫరా తక్కువగా ఉంటే మరోవైపు మార్కెట్లో ఉన్న ఎరువులు కూడా వ్యాపారులు రైతులకు అందించడం లేదు దీంతో ఉమ్మడి జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఏర్పడింది.ఎరువులు వ్యవసాయంలో చాలా కీలకమైన పాత్ర పోషిస్తాయి. ఇవి నేలలో పోషకాలు పెంచి, పంటల వృద్ధి మరియు దిగుబడిని మెరుగుపరుస్తాయి.ఎరువుల పరిశ్రమకు తండ్రి గా పరిగణించబడే వ్యక్తి జర్మన్ రసాయన శాస్త్రవేత్త.

# హెల్త్ వర్సిటీలో ఎంబిబిఎస్, బిడిఎస్ కన్వీనర్ కోటా



**జూలై26,రిజిస్ట్రేషన్ల గడువు** 30వ తేదీకి పెంపు రాష్ట్రంలో కొనసాగుతున్న కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్,బిడిఎస్ కోర్సుల్లో కన్వీనర్ కోటా ప్రవేశాల రిజిస్ట్రేషన్ కోసం నిర్దేశించిన గడువును పొడిగించారు.రిజిస్ట్రేషన్ను ఈనెల 30వంకూ పొడిగిస్తున్నట్టు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది.గతంలో రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 25 వరకు ఉన్న సంగతి తెలిసిందే. విద్యార్థులు,తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించినట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. 2025-26 విద్యాసంవత్సరానికి కాంపిటెంట్ అథారిటీ కోటా కింద ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సులలో ప్రవేశానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం నోటిఫికేషన్ ఆనెల 15న జారీ చేసిన విషయం తెలిసిందే.అభ్యర్థుల విజ్ఞప్తుల నేపథ్యంలో ఎంబిబిఎస్, బిడిఎస్ దరఖాస్తులకు గడువు పొడిగింపు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశానికి నేషనల్ ఎలిజిబిలిటీకమ్ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యుజి2025లో కటాఫ్ స్కోర్లు, అంతకంటే ఎక్కువ సాధించడం ద్వారా అర్హత సాధించిన అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తుల చివరి తేదీని పొడిగించారు.విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి వచ్చిన అనేక అభ్యర్థనలతో పాటుస్థానిక, స్థానికేతర సమస్యలకు సంబంధించి కోర్టుకేసు కారణంగా ఈనెల30 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్టు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

**జూలై26,హుజురాబాద్** ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి మరోసారి వార్తల్లోకెక్కారు. తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన పై హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు నిన్న మీడియాతో మాట్లాడిన సమయంలో కౌశిక్రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు ఉపయోగించడంపై కాంగ్రెస్ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.పలు సెక్షన్ల కింద కేసు నమోదు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రాతిపదికగా తీసుకుని పోలీసులు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు.కేసు నమోదు అనంతరం పరిస్థితి ఉద్రిక్తతవైపువెళ్లే అవకాశముండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత వాతావరణం కౌశిక్రెడ్డి ఇంటి వద్ద ఆయన మద్దతుదారులు,బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకున్నారు.

# మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణం



>> జరిగాయి.వ్యాపారం,రక్షణ,మౌలికసదుపాయాలు,డిజిటల్ ఎకానమీ,మరియు పర్యావరణ సహకారం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.ఈ చర్చలు గతంలో ఇండియా ఔట్" ఉద్యమంతో ఒడిదొడుకులను ఎదుర్కొన్న ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన మార్పును సూచిస్తాయి.కీలక ఒప్పందాలు ఆర్థిక సహాయం రూ.4,850 కోట్ల రుణ సాయం భారత్ మాల్దీవులకు రూ.4,850 కోట్ల ( 565 మిలియన్) రుణ సాయాన్ని ప్రకటించింది. ఈ నిధులు మాల్దీవుల ప్రజల ప్రాధాన్యతలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉపయోగించబడతాయి.అంతేకాక,భారత్ నిధులతో సమకూరిన గత రుణాలపై మాల్దీవుల వార్షిక రుణ చెల్లింపు బాధ్యతలను 40(సుమారు 51 మిలియన్ నుండి 29 మిలియన్కు) తగ్గించేందుకు ఒక సవరణ ఒప్పందం కుదిరింది.ఈ చర్య మాల్దీవుల ఆర్థిక సమస్యలను తగ్గించడంలో గణనీయంగా సహాయపడుతుంది.ఉచిత వాణిజ్య ఒప్పందం భారత్ మాల్దీవుల ఉచిత వాణిజ్య ఒప్పందం చర్చలు ప్రారంభమయ్యాయి.ఈ ఒప్పందం ద్వైపాక్షిక వ్యాపారం మరియు పెట్టుబడులను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.అలాగే, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేయడానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి.ఈ చర్యలు రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయి.రక్షణ సహకారం సైనిక వాహనాలు సైనిక వాహనాల బహుమతి మాల్దీవుల జాతీయ రక్షణ బలగాలకు భారత్ 72 హెవీడ్యూటీ వాహనాలను బహుమతిగా అందించింది,ఇందులో 8 బస్సులు మరియు 10 పికప్ వాహనాలు ఉన్నాయి.ఈ వాహనాలు మాల్దీవుల రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి.అలాగే,మాలేలో కొత్త రక్షణ శాఖ భవనాన్ని మోదీ మరియు ముయిజు సంయుక్తంగా ప్రారంభించారు,దీనిని మోదీ విశ్వాస భవనంగా అభివర్ణించారు.రక్షణ సహకారం మా రక్షణ సహకారం రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసానికి నిదర్శనం,అని మోదీ పేర్కొన్నారు.భారత్ ఎల్లప్పుడూ మాల్దీవుల రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ సహకారం హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి,స్థిరత్వం, మరియు సమృద్ధిని కాపాడటానికి ఉద్దేశించబడింది.మౌలిక సదుపాయాల అభివృద్ధి సామాజిక ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు భారత్ సహాయంతో అడ్డు నగరంలో రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థలు,హుల్హుమలేలో 3,300 సామాజిక గృహ యూనిట్లు ప్రారంభించబడ్డాయి.అలాగే,ఆరు అధిక ప్రభావ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్టులు కూడా ప్రారంభమయ్యాయి.ఈ ప్రాజెక్టులు మాల్దీవుల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి.డిజిటల్ ఆర్థిక సహకారం భారత్ మరియు మాల్దీవులు డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్,ఫిషరీస్, మరియు వాతావరణ శాస్త్రంలో సహకారాన్ని పెంచేందుకు అనేక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. యూపీఐ స్వీకరణ,రూపే కార్డ్ ఉపయోగం,మరియు స్థానిక కరెన్సీలలో వ్యాపారం వంటి చర్యలు పర్యాటకం మరియు రిటైల్ రంగాలను బలోపేతం చేస్తాయి.60 ఏళ్ల ద్వైపాక్షిక సంబంధాలు జ్ఞాపక స్టాంప్ విడుదల భారత్ మాల్దీవుల దౌత్య సంబంధాల 60వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ,రెండు దేశాలు సంయుక్తంగా ఒక జ్ఞాపక స్టాంప్ను విడుదల చేశాయి.ఈ స్టాంప్లో భారతదేశం యొక్క సాంప్రదాయ ఓడ ఉరు మరియు మాల్దీవుల సాంప్రదాయ మత్స్య ఓడ వాధు ధోని చిత్రాలు ఉన్నాయి.చారిత్రక బంధం మా సంబంధాల మూలాలు చరిత్ర కంటే పురాతనమైనవి,సముద్రం కంటే లోతైనవి,అని మోదీ పేర్కొన్నారు.భారత్ ఎల్లప్పుడూ మాల్దీవులకు ఫస్ట్ రెస్పాండర్"గా నిలిచిందని,విపత్తులు లేదా మహమ్మారుల సమయంలో తోడ్పాటు అందించిందని ఆయన తెలిపారు.భారత్ యొక్క నెబర్హుడ్ ఫస్ట్ విధానం మాల్దీవులు భారత్ యొక్క "నెబర్హుడ్ ఫస్ట్" విధానం మరియు (మ్యూచువల్ అండ్ హోలిస్టిక్ అడ్వాన్స్మెంట్ ఫర్ సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఎక్రాస్ రీజియన్స్) దృష్టిలో కీలక స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసం మరియు హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థిరత్వాన్ని పెంచడానికి ఉద్దేశించబడ్డాయి.

# జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ క్రికెట్కు గుడ్బై చెప్పనున్నాడా?మహ్మద్ కైఫ్ ఏమన్నారంటే!




**జూలై26,ఇండియాఇంగ్లాండ్** మధ్య జరుగుతున్న నాలుగోటెస్ట్ మ్యాచ్మాంచెస్టర్లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో కొనసాగుతోంది.ఈ మ్యాచ్లో భారత బౌలింగ్ విభాగం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ముఖ్యంగా టీమిండియాకు విజయాలు అందించిన ఇద్దరు ముఖ్య బౌలర్లు-జస్ప్రీత్ బుమ్రా,మహ్మద్ సిరాజ్ -ఇంగ్లాండ్ బ్యాటర్ల ముందుతల వంచక తప్పలేదు.మూడో రోజు ఆటలో ఇంగ్లాండ్ బ్యాటర్లు విరుచుకు పడ్డారు.దాంతో భారతబౌలర్ల పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ మ్యాచ్లో బుమ్రా ప్రదర్శన క్రికెట్ అభిమానులను,విశ్లేషకులను తీవ్రంగా నిరాశపరిచింది.సాధారణంగా 140కిమీ వేగంతో బంతులు వేస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించే బుమ్రా,ఇప్పుడు125-130కిమీ వేగంతోనే బౌలింగ్ చేస్తున్నాడు.ఇది అతడి ప్రదర్శనపై తీవ్రమైన సందేహాలను రేపుతోంది.టీమిండియా అతడి నుంచి మెరుగైన ప్రదర్శనను ఆశించినా,మూడో రోజు ఆట ముగిసే సరికి అతడు కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీశాడు.ఇది బుమ్రా స్థాయికి అసాధారణ విషయం.టెస్టు క్రికెట్ ఆడే అవకాశం ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా గురించి మాజీ క్రికెట్ మహ్మద్ కైఫ్ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది.ఆ వీడియోలో కైఫ్ బుమ్రా రిటైర్మెంట్ గురించి మాట్లాడారు.మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ను చూసి మహ్మద్ కైఫ్ కూడా ఆశ్చర్యపోయాడు. దీని తర్వాత మహ్మద్ కైఫ్ తన ఇన్స్టాగ్రామ్లో ఒక వీడియోను షేర్ చేశాడు.ఈ వీడియోలో కైఫ్ ఇలా అన్నాడు.జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తులో టెస్టు క్రికెట్ ఆడే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. అతను తన శరీరంతో చాలా ఇబ్బందులు పడుతున్నాడు. టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్లో అతని వేగం స్పష్టంగా కనిపించలేదు. అతను చాలా నిజాయితీ గల వ్యక్తి. తాను 100 శాతం ఇవ్వలేక పోతున్నానని,వికెట్లు తీయలేక పోతున్నానని అతనికి అనిపిస్తే,అతను స్వయంగానిరాకరించ వచ్చని నేను అనుకుంటున్నాను.వికెట్లువచ్చినారాకపోయినా,అతనివేగం125-130మాత్రమే ఉంది. అతను తీసిన ఒకే ఒక్క వికెట్ కూడా కీపర్ ముందు డైవ్ చేసి పట్టిన క్యాచ్ ద్వారా లభించింది.జస్ప్రీత్ బుమ్రా ప్రభావవంతంగా లేకపోతే ఫిట్గా ఉన్న బుమ్రా వేగం ఇంత తక్కువగా ఉండదు.అతని బంతి చాలా వేగంగా వెళుతుంది.అని మహ్మద్కైఫ్ పేర్కొన్నారు.ఇంగ్లాండ్ సిరీస్కు ముందు జస్ప్రీత్ బుమ్రా గురించి చాలా చర్చ జరిగింది.ఈ ఆటగాడు బాగా రాణిస్తే టీమిండియా సిరీస్ను గెలుస్తుందని, అయితే జస్ప్రీత్ బుమ్రా ప్రభావవంతంగా లేకపోతే గెలవడం కష్టమని భావించారు. బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసినప్పుడు, ఇతర బౌలర్ల మద్దతు లభించకపోవడం తరచుగా కనిపిస్తుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా ఇలాంటిదే జరిగింది.మాంచెస్టర్ టెస్టులో బుమ్రా బౌలింగ్లో అంతగా పదును కనిపించలేదు.నాలుగో టెస్టులో ఇప్పటివరకు బుమ్రా 28ఓవర్లు వేసి 95 పరుగులు ఖర్చు చేసి కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

# రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు

>> మత్స్యకారులకు సూచనలు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోస్తాంధ్ర,ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం,రోజంతా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అనేక చోట్ల పడే అవకాశం ఉంది.ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశముందని హెచ్చరికలు జారీ అయ్యాయి.గంటకు 40-60 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందువల్ల సముద్రంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవచ్చని వాతావరణ శాఖ సూచిస్తోంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు గట్టిగా హెచ్చరించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ మరియు బంగ్లాదేశ్ వైపు కదులుతోంది.ఈ వాయుగుండం కారణంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.హోంమంత్రి అనిత విపత్తు నిర్వహణ శాఖతో సమీక్ష నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు అందుబాటులో ఉన్నాయి.

# గృహ ప్రవేశానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లు సిద్ధం

>> తెలిపారు.అలాగే,టెక్నాలజీ ఆధారంగా లబ్ధిదారుల వివరాలపై సమీక్ష చేపట్టగా, 12,700 మందికి సంబంధించి అనుమానాలు/అభ్యంతరాలు గుర్తించామని వివరించారు. వీటిపై తదుపరి పరిశీలన అనంతరం తగిన నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన జీవన స్థితిగతులు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# గోవిందుని ఆలయంలో 'మహాద్వారం' రగడ


>> పర్వం,బెదిరింపు చేయడం జరుగుతోంది.బుధవారం ఉదయం అధికారపార్టీకి చెందిన వెంకటగిరి ఎమ్మెల్యే కె.రామకృష్ణ తన అనుచరులతో కలసి విఐపి బ్రేక్లో ఆలయం నుండి వెలుప లకు వచ్చేందుకు మహద్వారం ముందు గేట్స్తో యాలని కోరాడు.అందుకు అక్కడి సిబ్బంది నిరాకరించడంతో ఆగ్రహం వెలిబుచ్చారు. ఇటీవలే జిడినెల్లూరు ఎమ్మెల్యే థామస్,గతంలో కర్నాటకకు చెందిన ఓ టిటిడి బోర్డు సభ్యుడు కూడా ఇదే రీతిలో టిటిడి ఉద్యో గులపై విరుచుకుపడ్డారు.తరచూ ఆలయం మహద్వారం ముందు గేట్ టిటిడి ఉద్యోగులకు అభద్రతను చేకూరుస్తోంది. టిటిడి ఉన్నతాధి కారులు,విజిలెన్స్ ఉన్నతాధికారులు ఈ సున్నితమైన విషయంపై స్పష్టమైన ఆదేశాలిస్తే అటు ప్రజాప్రతినిధులు ఇటు ఉద్యోగులకు ఇబ్బందులు ఉండవనేది టిటిడి వర్గాల వాదన.

# వలసలపై మరోసారి నోరుపారేసుకున్న ట్రంప్

>> దీంతో విద్యార్థులు కోర్టులను ఆశ్రయించారు. అమెరికాకు వ్యతిరేకంగాఎవరు మాట్లాడినా, సోషల్మీడియా పోస్టు చేసినా వారిపై అక్కడి అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నఫలంగా అమెరికాను విడిచివెళ్లాలని హుకుం జారీ చేశారు.యూరప్ పర్యటనలో ట్రంప్ యూరప్ పర్యటన సందర్భంగా బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్డర్ లేయన్తో సమావేశాలునిర్వహించనున్నారు ట్రంప్. ఇప్పటికే కుదిరిన వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో కీర్స్టార్మర్తో జరిగే సమావేశం వేడుకగా ఉంటుందని ఆయన అన్నారు.వీకెండ్లో స్కాట్లాండ్ పశ్చిమతీరంలో ఉన్న తన టర్న్బెర్రీలో ట్రంప్ బస చేస్తారు. సోమవారం అబెర్డీన్ ని గోల్ఫ్ ప్రాపర్టీకి వెళతారు.అక్కడ తన తల్లి గౌరవార్థం పెట్టిన రెండో గోల్ఫ్ కోర్సు ను ప్రారంభిస్తారని సమాచారం. ఆమె అమెరికాకు వలస వెళ్లేముందు స్కాటిష్ ద్వీపంలో పుట్టి పెరిగారు.

# ఘోరరోడ్డు ప్రమాదంలో ఇద్దరు డిఎస్పీలు మృతి

**జూలై26,యాదాద్రిజిల్లాలో** ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు డిఎస్పీ లు స్పాట్లోనే దుర్మరణం పాలయ్యారు.అతివేగమే ప్రమాదానికి కారణం ఏపీకి చెందిన ఇద్దరు డిఎస్పీలు స్కార్పియో వాహనంలో ప్రయాణిస్తున్నారు. అతివేగంగా వెనుక నుండి లారీని ఢీకొన్న వాహనం రోడ్డుపై పల్టీలు కొట్టింది.మితిమీరిన వేగం, నిద్రలేమితో ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు డిఎస్పీలు చక్రధరరావు, శాంతారావులు స్పాట్లో మరణించగా అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డ్రైవర్ నర్సింగరావుకి తీవ్రగాయాలు అయ్యాయి. వీరిని ఆసుపత్రికి తరలించారు. అయితే డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఏపీ నుంచి విచారణ నిమిత్తం యాదాద్రికివెళ్లిన ఇంటలిజెన్స్ అధికారులు, ప్రమాదంలో మరణించడం తీవ్రంగా కలచివేస్తున్నది.ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఎస్పీల మృతికి తీవ్ర సంతాపాన్నివ్యక్తం చేశారు.ఈ ఘటనా హైదరాబాద్ సమీపంలో,తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్ ప్రాంతంలో జులై 26, 2025 ఉదయం జరిగినది. ఒక లారీకి పోలీస్ వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు దీళీశిలు




అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదనంగా మరో మరియు హెడ్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డారు.

# జూలై 31న కింగ్డమ్ విడుదల





**జూలై26,రౌడీహీరో విజయ్** దేవరకొండ అభిమానులకు నిజంగా ఇది ఒక పండుగ వార్తే! ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఎంతో ప్రతిష్టాత్మక చిత్రం కింగ్డమ్ ఇప్పుడు సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది.సినిమాపై అంచనాలను మరింత పెంచుతూ, సెన్సార్ బోర్డు ఈచిత్రానికి సర్టిఫికెట్ జారీచేసి నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.ఈ శుభవార్తను సామాజికమాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకోవడంతో కింగ్డమ్ సందడి మరింత రాజుకుంది.ఈ ప్రకటన విజయ్ దేవరకొండ అభిమానులను ఎంతగానో ఉత్సాహపరిచింది,సినిమా విడుదల కోసం వారు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.సెన్సార్ క్లియరెన్స్ రావడంతో,జూలై 31న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈభారీయాక్షన్ ఎంటర్టైనర్ విడుదలకు అన్ని అడ్డంకులూ తొలగిపోయాయి.భారీ అంచనాల మధ్య కింగ్డమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గౌతమ్ తిన్ననూరి గత చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా,తనమార్క్ కథనంతో ప్రేక్షకులను లీనం చేయడంలో ఆయనకు మంచిపేరుంది.ఈకింగ్డమ్ చిత్రంకూడా ఆయనదైన ప్రత్యేక శైలిలో ప్రేక్షకులను అలరిస్తుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈసినిమాలో విజయ్ దేవరకొండ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్గా నటిస్తోంది.వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు.అలాగే,నటుడు సత్యదేవ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.ఆయన పాత్ర సినిమా కథనంలో ఒకమలుపును తీసుకొస్తుందని తెలుస్తోంది.బలమైన తారాగణం,ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో కింగ్డమ్ ఒక దృశ్య కావ్యంలా తెరకెక్కినట్లు సమాచారం.ఈ సినిమా విడుదల కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిర్మాణ విలువలు,సంగీతం మరియు విడుదల సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.ఈ రెండు సంస్థల కలయికతో సినిమా నిర్మాణ విలువలు అత్యున్నతంగా ఉన్నాయని చెప్పవచ్చు.ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్కు యువ సంచలన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. అనిరుధ్ సంగీతం ఇప్పటికే ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆయన అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమా స్థాయిని మరింత పెంచుతాయని అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కింగ్డమ్ తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ఇది సినిమాకు పాన్ ఇండియా అప్పీల్ను ఇస్తుంది. మరోవైపు, ఈరోజు తిరుపతిలో జరుగుతున్న కింగ్డమ్ మూవీ ఈవెంట్లో సినిమా ట్రైలర్ విడుదల కానుంది. ఈ ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతుందని, ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. కింగ్డమ్ ఒక విజువల్ ట్రీట్గా ఉండబోతుందని,విజయ్ దేవరకొండ కెరీర్లో ఇది ఒక మైలురాయిఅవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడం ఖాయమని అంచనా వేస్తున్నారు.ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో పాటు సత్యదేవ్ మరియు భాగ్యశ్రీ బోర్సే నటించారు.ఇది ప్రణాళికా బద్ధమైన ద్వంద్వ కథ యొక్క మొదటి భాగం అని ఉద్దేశించబడింది. ఈ చిత్రం జనవరి 2023లో జుదీ12 అనే తాత్కాలిక శీర్షికతో అధికారికంగా ప్రకటించబడింది మరియు అధికారిక శీర్షిక ఫిబ్రవరి 2025లో ప్రకటించబడింది.ఈ సినిమా గతంలో మార్చి 28 (మరింతగా), మార్చి 30, తర్వాత జులై 4, 2025 వంటి తేదీలకు ప్లాన్ అయ్యింది కానీ చివరిగా జులై 31న రిలీజ్ చేయాలని నిర్ణయించారు.ఇదే రోజు సినిమా సెన్సార్ విధానం పూర్తి చేసి గీతి సర్టిఫికేట్ పొందింది, విడుదలకు సంబంధించి అన్ని సిద్ధాంతాలు పూర్తయ్యాయని చెప్పారు.

# జర్నలిస్టులకు నితీష్ కుమార్ 15వేల పెన్షన్




**జూలై26,బీహార్ రాష్ట్రంలోని** జర్నలిస్టులకు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వరాలజల్లును కురిపించారు.బీహార్ పాత్రకార్ సమ్మాన్ పెన్షన్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు ప్రతినెలా అందించే పెన్షన్ మొత్తాన్ని ఆరువేల నుంచి 15వేలకు పెంచారు.మరణించిన జర్నలస్టులకు వర్తిస్తుంది ఆ ఈ పెన్షన్ కేవలం జర్నలిస్టులకే కాకుండా మరణించిన జర్నలిస్టులపై ఆధారపడిన జీవితభాగస్వాములకు కూడా వర్తిస్తుంది. వారికి ఇచ్చే జీవిత కాల పెన్షన్ రూ 3,000 నుంచి రూ 10,000కు పెంచింది. ఈ విషయాన్ని నేరుగా ముఖ్యమంత్రియే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ మాట్లాడుతూ సమాజానికి నిజమైన వార్తలను అందించడంలో, ప్రజల వాణిని ప్రభుత్వానికి వినిపించడంలో జర్నలిస్టులు కీలకమైన నాలుగ వస్తంభం గా నిలుస్తున్నారని ప్రశ సించారు.

## భారీ వర్షాల కారణంగా.కేదార్నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్



**జూలై26,ఉత్తరాఖండ్లో** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు కొండచరియల విరుగుడు లాంటి భయంకర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.వర్షాల తీవ్రతతో పలు జిల్లాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన కేదార్నాథ్ యాత్ర తీవ్ర అంతరాయానికి గురైంది. రుద్రప్రయాగలో శనివారం తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో గౌరీకుండ్ నుంచి కేదార్నాథ్కు వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి.ఆ రహదారి మొత్తం బండరాళ్లతో మూసుకుపోయింది.దీంతో అధికారులు ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు.దీంతో కేదార్నాథ్ యాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.ఆ మార్గంలో రహదారిని క్లియర్ చేసే పనులు కొనసాగుతున్నాయి.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.శనివారం తెల్లవారుజామున నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది.ఈ వర్షం కారణంగా అగస్త్యమునిలోని బేడు బాగడ్ ప్రాంతంలో గల రమ్సీ వాగు పొంగిపొర్లుతోంది.దీంతో కేదార్నాథ్ హైవే సమీపంలోని అనేక ఇళ్లు, హోటళ్లు, పార్కింగ్ ప్రాంతాలు నీట మునిగాయి.అనేక వాహనాలు బురద నీటిలో కూరుకుపోయాయి. ఉత్తరకాశీలోని ఫూల్చట్టి సమీపంలో యమునోత్రి జాతీయ రహదారి దాదాపు 100 మీటర్ల పొడవున మునిగిపోయింది.మరోవైపు బాగేశ్వర్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం కాప్కోట్ బ్లాక్లో 74 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది.కొండచరియలు విరిగిపడటం వల్ల ఈ ప్రాంతంలో తొమ్మిది రోడ్లు మూసుకుపోయాయి.రోడ్డు క్లియరెన్స్ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

